జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం, ఏప్రిల్ 16, 2026


## భూగర్భ జలాలను
# సంరక్షించుకోవాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



## పునరావసం పేరిట.. ఆదివాసుల
# తరలింపు కుట్ర..!?

- 17 కుటుంబాలు ఇల్లరిక వచ్చినవాళ్లు ఒప్పుకోలు
- మా ప్రాణాలు ఉన్నంతవరకు అడవి తల్లిని వదిలేదే లేదు
- బలవంతపు తరలింపులకు ఫారెస్ట్ అధికారులు పూనుకున్నారు



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 15**
**( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని తాటి గుండాల, కొల్లంపెంట, వటువర్లపల్లి, సార్లపల్లి కుడిచింతబయల్ చెంచు పెంటల ఆదివాసులు మంగళవారం కలెక్టరేట్లో గ్రీవెన్స్ డే లో భాగంగా బలవంతంగా ఫారెస్ట్ అధికారులు అటవీ నుంచి,మమ్ముల తరలింపుకు కుట్ర పొందుతున్నారని, అటవీ తల్లి ఒడిలో జన్మించినాము తల్లి ఒడిలో మరణిస్తాం తప్ప అడవిని వదిలే ప్రసక్తే లేదని కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ సంబంధిత శాఖ అధికారి డి ఎఫ్ ఓ రేవంత్ చంద్ర వద్దకి వెళ్లి తమ వాదనను వినిపించాలని సూచించారు. ఇదిలా ఉండగా ఐదు పెంటల్లో 200 కుటుంబాలకు పైగా జీవనం కొనసాగిస్తున్నామని.. కేవలం అల్లుళ్ల రూపంలో వలస వచ్చిన 17 కుటుంబాలు మాత్రమే పునరావాసానికి ఒప్పుకున్నారని స్పష్టం చేశారు. అదేవిధంగా ఐటీడీఏ శాఖ పరంగా ఇందిరమ్మ గృహాలు మంజూరైన గృహాలు నిర్మించకుండా.. ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడంలో మత్లబ్ ఏమిటని అటవీ బిడ్డలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా ఎంతటి ఎక్స్గ్రేషియా తో పాటు రిహాబిటేషన్లో భాగంగా ఐదు ఎకరాల భూమి ఇచ్చిన ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఎన్ని సౌకర్యాలు కల్పించిన అడవి తల్లిని వదిలేదే లేదని ఆదివాసి బిడ్డలు స్పష్టం చేశారు.

# విద్యార్థుల భద్రతపై రాజీ లేదు

- కేజీబీవీలో కలెక్టర్ తనిఖీ”
- నిర్లక్ష్యం వహించిన ముగ్గురిపై చర్యలు
- ప్రత్యేక అధికారి సస్పెండ్
- ఉపాధ్యాయురాలికి షోకాజ్, నైట్ వాచ్‌మన్‌పై వేటు



## రాష్ట్రంలో సాదా బైనామా భూములకు
# పాసుబుక్కులు ఎప్పుడు?



కొల్లాపూర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి

రాష్ట్రంలో సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల కేసులో హైకోర్టు తీర్పుతో శాశ్వత హక్కులు లభిస్తాయని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. రామకృష్ణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తీర్పుతో రాష్ట్రంలో సుమారు 9,00,894 మంది రైతులకు మేలు జరుగుతుందని, 10 లక్షల ఎకరాల భూములకు 13-బి ప్రొసీడింగ్స్ జారీ అవుతాయన్నారు. ఈ ప్రక్రియ సంపూర్ణమైతే తెలంగాణలో చాలా వరకు భూ వివాదాలు తగ్గుతాయన్నారు.



# భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 15( ప్రజా జ్యోతి)** జిల్లాలో భూగర్భ జలాలను సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో బుధవారం భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన భూగర్భ జలాల వినియోగం - సంరక్షణ పై జిల్లా అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. సమావేశంలో భూగర్భజలాల భూగర్భ జలాల వివరములు,భూగర్భ జలాల లభ్యత, వినియోగం మరియు వర్గీకరణ, గ్రామీణ ఊ పట్టణ ప్రాంతాలలో వర్షపు నీటి సేకరణ, నీటి సంరక్షణ నిర్మాణాలు- నిర్వహణ పై కలెక్టర్ చర్చించారు. భూగర్భ జల వనరుల శాఖ ఏ డీ రవి మాట్లాడుతూ.. భూగర్భజలాల లభ్యత, వినియోగం, మండలాల వారీగా వర్గీకరణను, నీటి ప్రాముఖ్యతనుతెలియజేశారు. వ్యవసాయానికి భూగర్భజల వనరులపై ప్రధానంగా ఆధారపడటం తగ్గించు కోవాలని పరిమితంగా వినియోగించుకోవాలని కోరారు.
నీటిని సృష్టించలేం కానీ సంరక్షించుకోగలం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఇష్టారాజ్యంగా భూగర్భజలాల్ని
వెలికితీయడం కాకుండా వాన నీటిని సాధ్యమైనంత వరకు భూమిలో ఎక్కువగా లోపలి ఇంకింప చేసే విషయాలపై దృష్టి పెట్టాలని నీటి సంరక్షణ మనఅందరి సామాజిక బాధ్యత అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నారాయణపేట జిల్లా క్రియాశీలక భూగర్భ జల వనరులు పుస్తకం విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, సీపీవో ఖాఘవాహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిఎం ఇండస్ట్రీస్ రామలింగేశ్వర గౌడ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు నరేష్, వెంకన్న పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతపై రాజీ లేదు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో): మహమ్మదాబాద్ మండలంలోని గండీడ్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)పై జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ముగ్గురు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకున్నారు. పాఠశాలలో పర్యవేక్షణ లోపం, బాధ్యతారాహిత్యం కారణంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి డి. పావనిని సస్పెండ్ చేశారు. విద్యార్థులకు సక్రమంగా బోధన చేయకపోవడంతో సి.ఆర్.టి ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు శోభకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అలాగే నైట్ డ్యూటీని ఇతరుల చేత చేయిస్తున్న నైట్ వాచ్‌మన్ జైతున్ బేగంపై కూడా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యార్థులతో కలెక్టర్ ముచ్చట్లు

తనిఖీ సందర్భంగా 7, 8, 9వ తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి బోధన, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. "టీచర్లు సరిగా బోధిస్తున్నారా? పాఠశాల సౌకర్యాలు ఎలా ఉన్నాయి?" అంటూ ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ హీమోగ్లోబిన్ స్థాయిలు, ఆరోగ్య పరీక్షలపై ఆరా తీశారు.

సదుపాయాల లోపాలపై ఆగ్రహం

డార్మెట్రీని పరిశీలించిన కలెక్టర్ ఫ్యాన్లు, లైట్లు సరిగా పనిచేయకపోవడాన్ని గమనించారు. వేసవిలో వేడి తీవ్రంగా ఉండటంతో తక్షణమే ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో పైకప్పు నుండి నీరు కారుతున్న సమస్యను విద్యార్థులు వివరించగా, దాన్ని వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు, మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. మరుగుదొడ్ల పరిశుభ్రత, నీటి వసతులపై కూడా ప్రత్యేకంగా పరిశీలించారు.

స్టాక్ రికార్డులపై ప్రశ్నలు

స్టోర్‌రూమ్‌ను సందర్శించి పప్పు, బియ్యం, నూనె, కూరగాయల స్టాక్ రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడంపై సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, బాధ్యతాయుతంగా పనిచేయాలని హెచ్చరించారు. తనిఖీ సందర్భంగా జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఆర్ హైస్కూల్‌లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

## "అరైవ్ అలైవ్" నినాదంతో విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం

మహమ్మదాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ): మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ఏటీఆర్ హైస్కూల్‌లో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" నినాదంతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడిపితే సురక్షితంగా గమ్యానికి చేరుకోలేమని అధికారులు హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే సురక్షితంగా ఇంటికి చేరుకోవచ్చని వివరించారు.
విద్యార్థులను ఉద్దేశించి స్కూల్ కరస్పాండెంట్ అంజిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకునేలా చైతన్యం కల్పించాలని కోరారు. రాబోయే వేసవి సెలవుల్లో విద్యార్థులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు విద్యార్థుల చేత తల్లిదండ్రులకు ట్రాఫిక్ నియమాలు పాటించాలంటూ ఉత్తరాలు రాయించి అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు అధికారులు, ఏటీఆర్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




### పునరావాసం పేరిట.. ఆదివాసుల తరలింపు కుట్ర..!?

:గ్రామాల్లో తీర్మానం చేసి రిహాబిటేషన్ కి ఒప్పుకున్న వాళ్ళకే తరలిస్తున్నాం: డీఎఫ్ఓ రేవంత్ చంద్ర నాగర్ కర్నూల్ అమ్రాబాద్ మండలం ఏటిఆర్ లోతట్టు ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్న.. గ్రామాలైన తాటి గుండాల, కొల్లం పెంట వటువర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతలబాయి గ్రామాల్లో నివసిస్తున్న వారు గ్రామసభలో పునరావాసానికి ఒప్పుకొని, తీర్మానం చేయడం జరిగిందని ఫారెస్ట్ ఉన్నతాధికారులు బలవంతంగా ఆదివాసులను తరలిస్తున్నారని చెప్పడంలో వాస్తవం లేదని డి ఎఫ్ ఓ రేవన్ చంద్ర బుధవారం మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరావాసంలో భాగంగా ప్రతి ఫ్యామిలీ యూనిట్ కి ఇంటి గృహాలతో పాటు ఐదు ఎకరాల భూమి అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఎన్ టి సి పి మార్గదర్శాల మేరకు గ్రామసభల ద్వారా ప్రజల అంగీకారంతోనే రీ లొకేషన్ కి పంపడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుమతితో నాగర్ కర్నూలు బాచారం అటవీ భూమిలో పునరావాసం కల్పిస్తున్నామని నాగర్ కర్నూల్ జిల్లా ఫారెస్ట్ డి ఎఫ్ ఓ రేవంత్ చంద్ర పేర్కొన్నారు. ఎవరిని బలవంతం చేయడం లేదని... అటవీ లోతట్టు ప్రాంతంలో జీవనం సాగించాలనే వాళ్ళకి అక్కడే జీవనం కొనసాగించవచ్చని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టిసిపి నిబంధనలు పాటించాల్సిన బాధ్యత తమపై ఉన్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు విధులు నిర్వహించడం తప్పదని ఆయన వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో సాదా బైనామా భూములకు

# పాసుబుక్కులు ఎప్పుడు?

వాస్తవానికి తెలంగాణ ప్రాంతంలో నోటి మాట, తెల్లకాగితాలు, బాండ్ పేపర్లపై ఒప్పందాలతో భూములపై క్రయ విక్రయాలు చేయడం గతంలో సర్వసాధారణం.

సాదాబైనామా పత్రాలున్న రైతులందరికీ 13-బి ప్రొసీడింగ్‌లను జారీ చేసి పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించినట్లుగానే 2014 జూన్ 2 కంటే ముందు తెల్లకాగితం ద్వారా కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరణలో భాగంగా అర్హులైన రైతుల నుంచి (పట్టణాల్లో అవకాశం లేదు) దరఖాస్తులను స్వీకరించారు. మొదటి విడతలో సుమారు 12,64000 మంది రైతుల నుంచి మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించి తెలంగాణ భూమి హక్కులు, పట్టాదారు పాసుపుస్తకం చట్టం-1971 ప్రకారం అర్హులైన రైతులకు 13-బి ప్రొసీడింగ్‌లను జారీ చేయడంతో పాటు సుమారు 6 లక్షల మందికి పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు.

అయితే తదనంతరం రైతుల నుంచి వచ్చిన వినతుల మేరకు సాదాబైనామాలకు మరోమారు అవకాశం ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం 2021 అక్టోబర్ 18వ తేదీన సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అనుమతినిస్తూ జీవో-112ను విడుదల చేసింది. అక్టోబర్ 30వ తేదీ వరకు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వులలో స్పష్టం చేసింది. ఇందులో భాగంగా అక్టోబర్ 30వ తేదీ వరకు సుమారు 2,26,693 దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వం మళ్లీ 2020 నవంబర్ 10వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచుతూ అక్టోబర్ 30వ తేదీన అదేశాలు జారీ చేసింది. 2020 అక్టోబర్ 30వ తేదీ నుంచి నవంబర్ 10వ తేదీ వరకు కేవలం 11 రోజుల వ్యవధిలో సుమారు 6,74,201 దరఖాస్తులు వచ్చాయని, సాదాబైనామాల రెండవ విడత క్రమబద్ధీకరణకు మొత్తం 9,00,894 లక్షల దరఖాస్తులు వచ్చాయని గతంలో ప్రభుత్వం ప్రకటించింది.

2020 అక్టోబర్ 30వ తేదీన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నూతన ఆర్ ఓ ఆర్ (రికార్డు ఆఫ్ రైట్-2020) చట్టంను అమల్లోకి తీసుకొచ్చింది. నూతన చట్టం అమల్లోకి వచ్చిన తరువాత రద్దయిన ఆర్వోఆర్ చట్టం ప్రకారం సాదాబైనామాల దరఖాస్తులను ఎలా స్వీకరిస్తారని, ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేయాలని ఓ వ్యక్తి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిల్ పై విచారణ చేసిన హైకోర్టు 2020 అక్టోబర్ 29వ తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అక్టోబర్ 29వ తేదీలోపు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి 13-బి పత్రాలను జారీ చేయవచ్చని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది.

కానీ అవి అమలుకు నోచుకోలేదు. తాజాగా 2020 అక్టోబర్ 30వ తేదీ లోపు స్వీకరించిన 2,26,693 దరఖాస్తులను, అక్టోబర్ 30వ తేదీ నుంచి నవంబర్ 10వ తేదీ వరకు స్వీకరించిన దరఖాస్తులను తెలంగాణ రికార్డు ఆఫ్ రైట్ ప్రకారం సాదాబైనామాలను క్రమబద్ధీకరించవచ్చని హైకోర్టు తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో సాదాబైనామా రైతులకు ఊరట లభిస్తుందన్నారు.



# ముఖ్యమంత్రి సహాయానిది పేదలకు అండ





**-సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ పట్టణం మరియు బిజినపల్లి,తాడూర్,తిమ్మాజిపేట్,తెల్కపల్లి మండలాలకు చెందిన 229 మంది లబ్ధిదారుల ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిది (జవీ=ఖీ)చెక్కుల పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమేముఖ్యమని అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించే బాధ్యత అధికారులదే అని ఎవరైనా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఏమైన సమస్య వచ్చినా మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటానని,ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న వారికి,వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ప్రభుత్వ పథకాలపైప్రజలు పూర్తి అవగాహనకల్గి ఉండాలనిఅర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావ్,వైస్ చైర్మన్,మున్సిపాలిటీ చైర్మన్ తీగల సునీంద్ర,వైస్ చైర్మన్ బాదం రమేష్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,వార్డు సభ్యులు మరియు నియోజకవర్గ,ఆయా మండలాల పార్టీ ప్రెసిడెంట్లు,కార్యవర్గ సభ్యులు,గ్రామ సర్పంచ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచికి వినతి.



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**

వేసవికాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నది. వాతావరణ శాఖ సూచన సలహాల మేరకు ఈనెల ఏప్రిల్ నుండి మే వరకు దాదాపు 45 డిగ్రీల నుండి 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలపై అతినీలలోహిత కిరణాలు నిటారుగా రావడం వల్ల ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొన్నది వడగాలులతో పసిపిల్లల నుంచి ముసలి వారి వరకు ఈ వేడుకలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ సందర్భంగా కోటకొండ గ్రామం పరిసర గ్రామాలకు కేంద్ర బిందువుగా నిలిచి ఉన్నది అయ ప్రాంతాల ప్రజలు చిన్న చిన్న వ్యాపార ఆరోగ్య సమస్యల రీత్యా బ్యాంకు మార్కెటింగ్ తదితర అవసరాల కోసం నిరంతరం కోటకొండ గ్రామానికి ప్రయాణిస్తుంటారు కావున భానుడి భగభగలు తట్టుకోవడానికి వారికి కనీస సహజ వనరు దాహాన్ని తీర్చే విధంగా మా గ్రామ సర్పంచ్ గారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాము ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి జీ దస్తప్ప డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి మల్లేష్ పాలమూరు యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం దస్తప్ప తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## మౌలిక వసతులు లేని ప్రైవేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



మల్దకల్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):మల్దకల్ మండల కేంద్రంలోని ఎంఈఓ సురేష్ కి పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఎల్కూర్ గ్రామంలో ఉన్న కేవీఆర్ మెమోరియల్ ప్రైవేట్ పాఠశాలలో మౌలిక వసతులు లేవని ఆరోపిస్తూ,తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ,ఆ పాఠశాలలో విద్యార్థులకు సరైన భవనాలు, బాత్రూములు,వాష్‌రూమ్‌లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కనీసంగా తాగునీటి సదుపాయం కూడా లేకపోవడంతో,విద్యార్థులు ఇంటర్వెల్,మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తోందని అన్నారు.అంతేకాకుండా,విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ,పాఠశాల అభివృద్ధి కోసం తగిన విధంగా ఖర్చు చేయడం లేదని విమర్శించారు.కనీస సదుపాయాలు లేని పాఠశాలలకు ఎలా గుర్తింపు ఇస్తున్నారో అధికారాలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎల్కూర్ గ్రామంలోని కేవీఆర్ మెమోరియల్ ప్రైవేట్ పాఠశాలపై తక్షణమే విచారణ జరిపి,అవసరమైన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్‌తో పాటు శ్రీకాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీడియో క్లిప్పింగ్ లతో రోడ్డు భద్రతపై చైతన్యం

## : నారాయణపేట సిఐ శివశంకర్

**నారాయణపేట నియోజవర్గం ప్రతినిధి ఏప్రిల్ 15( ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై వీడియో క్లిప్పింగ్ లతో నారాయణపేట సిఐ శివశంకర్ మరియు టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను వీడియో రూపంలో విద్యార్థులకు చూపించి, ప్రమాదాలు ఎలా జరుగుతాయో కళ్లకు కట్టినట్లు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ వీడియోలు విద్యార్థుల్లో చైతన్యం కలిగించేలా ఉండి, రోడ్డు భద్రతపై వారికి స్పష్టమైన అవగాహనను అందించాయి.ఈ సందర్భంగా సిఐ శివశంకర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా నిర్లక్ష్యం మరియు ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా:మితిమీరిన వేగంతో వాహనం నడపడం

హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగించకపోవడంమద్యం సేవించి డ్రైవింగ్ చేయడం మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడంరాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్‌టేకింగ్‌లో జాగ్రత్తలు పాటించకపోవడంట్రాఫిక్ సిగ్నల్స్, రూల్స్‌ను పట్టించుకోకపోవడంవంటి కారణాల వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.అలాగే ప్రమాదాల నుండి రక్షణ పొందడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించారు:ఎల్లప్పుడూ ట్రాఫిక్




నియమాలను కచ్చితంగా పాటించడంద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం

కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వేసుకోవడంవేగ పరిమితిని పాటించడం డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం పూర్తిగా నివారించడంమద్యం సేవించి వాహనం నడపకపోవడంరోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ ఉపయోగించడంవిద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి తమ కుటుంబ సభ్యులకు, సమాజానికి ఈ సందేశాన్ని చేరవేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ూ×2 గాయత్రి, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీసు సిబంది పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్' ప్రోగ్రామ్.. రోడ్డు భద్రతపై విద్యార్థులచే ప్రతిజ్ఞ కార్యక్రమము

**నారాయణపేట రూరల్ ఎస్సై ఎస్ సతీష్ రెడ్డి**

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)

బుధవారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా రోడ్డు భద్రతపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది నారాయణపేట రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి మరియు అరైవ్ అలైవ్' ప్రోగ్రామ్.. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణపేటరూరల్ ఎస్సై సతీష్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడు

అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాలు, ఎండలు, విపత్తులు.. ఏ పరిస్థితుల్లోనైనా పోలీసులు ప్రజల కోసం అంకిత భావంతో పనిచేస్తున్నారని గుర్తుచేశారు.

పడినచోట ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి పోలీసులు గౌరవం అందిస్తున్నారని, ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని తెలిపారు.ప్రతి విద్యార్థి మీ తల్లిదండ్రులకు ప్రయాణం చేసేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ ఉపయోగించుకోవాలని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు

'అర్రివ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది హెచ్ భాను ప్రకాష్ నిర్మల మధుసూదన్ నర్సింలు మంగళ

హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ మల్లికార్జున్ గౌడ్ పోలీస్ కానిస్టేబుల్స్ విద్యార్థులు పాల్గొన్నారు






# "ఆరైవ్ అలైవ్" కార్యక్రమంతో విద్యార్థుల్లో రోడ్డు భద్రత అవగాహన

**వడ్డేపల్లి ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**

శాంతినగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూడవ రోజు "ఆరైవ్ అలైవ్"కార్యక్రమం భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,"ఆరైవ్ అలైవ్"అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరి జీవితాన్ని రక్షించే బాధ్యత అని అన్నారు.ప్రతిరోజూ స్కూల్,కాలేజీలకు వెళ్లే సమయంలో రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం,అవగాహన లోపం,ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడమేనని తెలిపారు.విద్యార్థులు దేశ భవిష్యత్తు అని,వారు చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉంటే సమాజం మరింత సురక్షితంగా మారుతుందని అన్నారు.హెల్మెట్ లేకుండా బైక్‌పై ప్రయాణించడం, అతివేగంగా వాహనం నడపడం,డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి అలవాట్లు ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల తీవ్రతను వివరించి,ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటానికి బదులుగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలియజేశారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం,ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన,డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం,హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ వాడకపోవడం,నిర్లక్ష్యంగా రోడ్డు దాటడం వంటి అంశాలను



పేర్కొన్నారు.విద్యార్థులకు భద్రతా సూచనలుగా బైక్‌పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని,జీబ్రా క్రాసింగ్ వద్దే రోడ్డు దాటాలని,ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలని,డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడకూడదని సూచించారు.వేగం కంటే జీవితం ముఖ్యమని గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,సరస్వతి స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తాం..?

**-- బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి**

**-- సీనియర్ నాయకులు పోకల మనోహర్, ఎడ్ల నరసింహ గౌడ్**

**అచ్చంపేట ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి )**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో గులాబీ జెండా.. ఎగరడం తథ్యమని బి ఆర్ ఎస్ నాయకులు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు కే తులసీరామ్ ఎడ్ల నరసింహ గౌడ్ వారు స్పష్టం చేశారు. బుధవారం అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో 20 వార్డుల ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోకల మనోహర్ హాజరై.. ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే ఆరో తేదీ న అచ్చంపేట మున్సిపల్ కౌన్సిల్ సమయం ముగిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందాపరిచిన 6 గ్యారంటీలు, మోసపూరిత 420 హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఆ హామీలు ఎక్కడ అమలు అవుతున్నాయని నిలదీసే విధంగా కార్యకర్తలు నాయకులు బలంగా వినిపించాలని ఆయన సూచించారు. నేటికీ కూడా ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని తీవ్రంగా ఆయన దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులను కార్యకర్తల అభీష్టం మేరకే కౌన్సిలర్ల ఎన్నిక ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గతంలో బి ఆర్



ఎస్ కౌన్సిలర్లు అమ్ముడుపోవడం ద్వారా కాంగ్రెస్ చైర్మన్ స్థానం కైవాసం చేసుకున్న విషయం విధితమే అని ఆయన ఆరోపించారు. అచ్చంపేట ప్రజలు అమ్ముడుపోయిన కౌన్సిలర్లు నమ్మడం లేదని ఆయన స్పష్టం చేశారు. అసోంటి పారాషూట్ కౌన్సిలర్లకు ఆ పార్టీలో కూడా మన పార్టీలో కూడా ప్రజలు విస్మరించడం ఖాయమని స్పష్టం చేశారు. అదేవిధంగా మాజీ చైర్మన్ కే తులసి రామ్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో, సమిష్టి కృషితో పార్టీ బలవపేతానికి అహర్నిశలు కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కే తులసీరామ్, ఎడ్ల నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు పర్వతాలు కౌన్సిలర్ లు అంతటి శివ, మన్ను పటేల్, రమేష్ రావు మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆధారాలు లేకున్నా మైనర్ బాలికను కాపాడిన గద్వాల్ పోలీస్ బృందం

**గద్వాల ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:పోలీసింగ్ అనేది కేవలం టెక్నాలజీతో మాత్రమే కాకుండా నిబద్ధత,పట్టుదల,బాధ్యతతో కూడుకున్నదని గద్వాల పోలీసులు మరోసారి నిరూపించారు.ఎలాంటి సాంకేతిక ఆధారాలు లేకున్నా గద్వాల్ పట్టణంలో మాయమైన మైనర్ బాలికను మహానగరమైన హైదరాబాద్‌లో గుర్తించి క్షేమంగా రక్షించారు.గత గురువారం (09-04-2026) గద్వాల పట్టణంలో తల్లి మందలించడంతో అలిగిన ఒక మైనర్ బాలిక ఇంటి నుంచి వెళ్లిపోవడంతో,ఆందోళన చెందిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు.ఈ కేసును జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు,దిశానిర్దేశంలో ప్రత్యేకంగా తీసుకుని,స్పెషల్ టీంను ఏర్పాటు చేశారు.సీఐ టంగుటూరి శ్రీను నాయకత్వంలో ఎస్సై కళ్యాణ్ కుమార్,పోలీస్ సిబ్బంది చంద్రయ్య,కిరణ్ కుమార్, రామకృష్ణలతో కూడిన బృందం వెంటనే రంగంలోకి దిగింది.ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేకపోయినా,గద్వాల బస్సు డ్రైవర్ అందించిన చిన్న సమాచారం ఆధారంగా అన్వేషణ ప్రారంభించారు.ఆ తర్వాత హైదరాబాద్‌లో శోధన కొనసాగించిన పోలీసులు,లోకల్ పోలీసుల సహకారంతో వందలాది సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించారు.మొబైల్ ట్రేసింగ్ లేకపోయినా,ప్రతి చిన్న సమాచారం ఆధారంగా విచారణను ముందుకు తీసుకెళ్లారు.చివరకు అఫ్జల్‌గంజ్ బస్టాండ్ పరిసరాల్లో బాలికను గుర్తించిన పోలీసులు వెంటనే స్పందించి ఆమెను క్షేమంగా అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు స్పెషల్ టీంను అభినందిస్తూ,వారి కృషి పోలీస్ శాఖకు గర్వ కారణమని పేర్కొన్నారు.మహానగరంలో కూడా తమ ప్రజలను రక్షించగల సామర్థ్యం పోలీసులకు ఉందని,ఈ ఘటనతో గద్వాల పోలీసులపై ప్రజల నమ్మకం మరింత బలపడిందని తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం వందర్ గుట్ట తాండ గ్రామ సర్పంచ్ రేణుక బాలు నాయక్ మరియు 20 మంది నాయకులు ఈరోజు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, మండల అధ్యక్షుడు శివారెడ్డి, గౌస్, జనార్ధన్ యాదయ్య మరియు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి ఆలయంలో గురూజీ భారతం మహారాజ్ స్వామీజీ దర్శనం



**మల్దకల్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):**

శ్రీ గురూజీ భారతం మహారాజ్ స్వామీజీ బుధవారం మండలంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు స్వామీజీకి ఘన స్వాగతం పలికారు.దేవాలయంలో ప్రత్యేక అర్చనలు నిర్వహించి, ఆలయ విశిష్టతను స్వామీజీకి వివరించారు.అనంతరం శేషవస్త్రంతో స్వామీజీని సత్కరించారు.ఓం భారత్ శక్తిపీఠ వ్యవస్థాపకులు,హిందూ మహాసభ దక్షిణ భారత ఆర్గనైజర్ సెక్రెటరీగా సేవలందిస్తున్న స్వామీజీతో పాటు,విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి కే.వెంకటేష్,ఆర్ఎస్ఎస్ అయిజ ఖండ కార్యవాహ తిరుమలేష్,సహ బౌద్ధిక్ ప్రముఖ్ గోవిందు,ఏవి రెడ్డప్ప,నాగరాజు,రవి,శ్రీనివాసులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**గండీడ్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)**

ఈరోజు వెన్నాచేడ్ గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య గారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఎండ తీవ్రతను గుర్తించి ప్రభుత్వం చలివేంద్రాలు ఏర్పాటు చేసిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, చెన్నకేశవులు,ఉూ శ్రీనివాస్,ఉప సర్పంచ్ రవికాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ మంగలి శేఖర్ , ప్రవీణ్ కుమార్ గౌడ్, నరేష్, మాజీ గ్రాూజూ చైర్మన్ రాంరెడ్డి , పులిందర్ రెడ్డి, మల్కయ్య, ఏకుల శ్రీనివాస్, కొమ్మూరు వెంకటయ్య, జాంగిర్ బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు



# ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం. ప్రజాపాలన ప్రభుత్వం

## మండల పార్టీ అధ్యక్షులు బచ్చలకూర బాలరాజ్

**కొల్లాపూర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వము వేసవి ఎండలు మండిపోతున్న నేపథ్యంలో సామాన్యులు ఇబ్బంది కలుగకుండా, మూడు నెలల రేషన్ ఒకేసారి ప్రజలకు అందిస్తున్న తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వ. కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామాపురం గ్రామం మాజీ సర్పంచ్ బచ్చలకూర బాలరాజ్. మాట్లాడుతూ.

రేషన్ దుకాణాలకు మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తున్నారని పెద్ద సంఖ్యలో ప్రజలు షాపులకు తరలి రావడంతో చాలాచోట్ల భారీ క్యూ లైన్లు కనిపి, గ్రామాలలో చాలామంది రోజుల వారి కూలీ పనులు కూడా మానుకొని మరి రేషన్ కోసం వేచి చూస్తున్నారు. ఇప్పుడు తీసుకోకపోతే మళ్లీ సరుకులు దొరుకుతాయో లేదో అనే ఆందోళనతో లబ్ధిదారులు షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారు.రద్దీని నియంత్రించి, ప్రతి ఒక్కరికి ప్రశాంతంగా రేషన్ అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వ ఉద్దేశంతో నిర్ణయం. సాధారణంగా ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు మాత్రమే రేషన్ పంపిణీ చేస్తారు, కానీ ప్రస్తుత పరిస్థితులను మరియు మూడు నెలల కోటాను పరిగణంలోకి తీసుకొని, ఈ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు ఉంటుంది అని ప్రజాపాలన ప్రభుత్వం వెల్లడించారు. భారీ రద్దీ కారణంగా సాంకేతిక సమస్యలు కూడా తలెత్తుతున్నాయి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది లబ్ధిదారులు ఒకేసారి ఈ పాస్ యంత్రాల ద్వారా వేలిముద్రలు వేస్తుండడంతో సర్వర్లపై తీవ్ర ఒత్తిడి పడుతుందని. దీనివల్ల సర్వర్లు నెమ్మదించడం డేటా లోడ్ కావడానికి సమయం పట్టడం వంటి ఇబ్బందులు గురవుతున్నాయి ప్రజలదని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాను, రేషన్ దుకాణాల దగ్గర ప్రజలు గంటల తరబడి ఉన్న సాంకేతిక లోపాల వల్ల. బయోమెట్రిక్ నమోదు కాకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు,ముఖ్యంగా వృద్ధులు మరియు మహిళల ఇబ్బందులను తొలగించడానికి ఈ గడువు పొడిగింపు ఎంతో దోహదపడుతుంది. ఎండలో గంటల తరబడి నిలబడలేని వారు, రద్దీ తక్కువగా ఉన్న సమయంలో లేదా నెలాఖరు లోపు తమకు అనుకూలమైన





రోజున వెళ్లి రేషన్ తీసుకోవడానికి అవకాశం ఏర్పడింది. గడువు పెరగడం వల్ల ప్రజలు పనులు మానుకుని కంగారుగా షాపులకు పరుగులు తీయాల్సిన అవసరం లేదు. రేషన్ సరుకుల నిల్వలపై ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. రాష్ట్రంలో తగినంత స్థాయిలో స్టాక్ అందుబాటులో ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. డిమాండ్‌కు అనుగుణంగా ఎప్పటికప్పుడు సరుకులను సరఫరా చేస్తున్నామని, అర్హులైన ప్రతి కార్డుదారుడికి మూడు నెలల కోటా తప్పకుండా అందుతుందని భరోసా ఇచ్చారు. ఈ మేరకు క్షేత్రస్థాయి అధికారులకు మరియు డీలర్లకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రజా పాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ప్రశాంతంగా ప్రజల వద్దకే రేషన్ బియ్యం.

# అకాడెమియా--ఇండస్ట్రీ సమన్వయమే విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు

**: ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్**

**-:నైపుణ్యాలు, పరిశోధనతో గ్లోబల్ స్థాయిలో పోటీకి సిద్ధం కావాలి**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో):**

పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో "క్లినికల్ రీసెర్చ్‌లో అకాడెమియా ఓ ఇండస్ట్రీ మధ్య వారధి: నైపుణ్యాలు, నవీనత ఓ కెరీర్స్" అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు థియరీతో పాటు ప్రాక్టికల్ జ్ఞానం కూడా సంపాదించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మెరుగైన ఉద్యోగ అవకాశాల కోసం అకాడెమియా--ఇండస్ట్రీ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడం కీలకమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు సిద్ధాంతపరమైన జ్ఞానంతో పాటు ప్రాయోగిక నైపుణ్యాలు, పరిశ్రమ అనుభవాన్ని అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

విద్యార్థులు పరిశోధన దృక్పథాన్ని అలవర్చుకుని సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్ స్థాయిలో పోటీపడాలంటే సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, టీమ్‌వర్క్ కీలకమని తెలిపారు. పరిశ్రమలతో భాగస్వామ్యాలు పెంచి, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు, లైవ్ ట్రెయినింగ్ ప్రోగ్రామ్‌ల ద్వారా విద్యార్థులను తయారు చేయాలని సూచించారు. స్టార్టప్‌లు, ఆవిష్కరణలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, యువత కొత్త ఆలోచనలతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, నైతిక విలువలు కలిసినప్పుడే విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే నిపుణులుగా ఎదుగుతారని స్పష్టం చేశారు.



ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్ మాట్లాడుతూ, ఫార్మా రంగం వేగంగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆధునిక సాంకేతికతలను అలవర్చుకోవాలని సూచించారు. బయోలాజిక్స్, జన్యు చికిత్సలు, వ్యక్తిగత వైద్యం వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు, డేటా అనలిటిక్స్ వినియోగంతో ఔషధ పరిశోధన వేగవంతమవుతోందని పేర్కొన్నారు. ఔషధాల నాణ్యత, భద్రత, ప్రభావశీలత విషయంలో నైతిక విలువలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

ప్రొఫెసర్ ముజీబుద్దీన్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ కెరీర్ అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. డిజిటల్ పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరిశోధన దృక్పథం ప్రస్తుత కాలంలో అత్యంత అవసరమని తెలిపారు. ఫార్మా రంగంలో రెగ్యులేటరీ వ్యవహారాలు, క్లినికల్ పరిశోధన, నాణ్యత నియంత్రణ వంటి విభాగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ వర్క్‌షాప్‌కు కన్వీనర్ డా. రవికాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. వి. ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు డా. ఏ. ఈశ్వర్ కుమార్, డా. కె. సోమేశ్వర్, డా. జి. తరుణ్, డా. బి. సురేష్, డా. పి. సిలాస్, డా. కె. సుస్మిత, డా. బి. స్వాతి, డా. సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మే 1న 'ఉత్తమ యాజమాన్య', 'శ్రమ శక్తి' అవార్డులు

**- ఈ నెల 18వరకు దరఖాస్తుల స్వీకరణ**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో): కార్మికుల సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధిలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి గుర్తింపునిస్తూ తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే 1 సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో ప్రతిభావంతులకు 'ఉత్తమ యాజమాన్య అవార్డు', 'శ్రమ శక్తి' అవార్డులను ప్రదానం చేయనున్నట్లు ఉప కార్మిక కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. పారిశ్రామిక రంగంలో అభివృద్ధిని సాధించిన యజమానులకు 'ఉత్తమ యాజమాన్య అవార్డు', కార్మిక వర్గ అభ్యున్నతికి సేవలందించిన కార్మిక సంఘాల నాయకులు, కార్మికులకు 'శ్రమ శక్తి' అవార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు.మహబూబ్‌నగర్, నారాయణపేట, నగర్ కర్నూల్, గద్వాల్, వనపర్తి జిల్లాలకు చెందిన పారిశ్రామిక యజమానులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గల అర్హులు తమ దరఖాస్తులను ఏప్రిల్ 18, 2026లోపు సమర్పించాల్సిందిగా సూచించారు.దరఖాస్తులను మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని ఉప కార్మిక కమిషనర్ కార్యాలయం (గది నం. 223, రెండో అంతస్తు, పాలకొండ (గ్రామం)కు ప్రత్యక్షంగా లేదా ఎప్తఅతీఎఎ్రీ25ఏప్రఘిఱశ్రీ.ఆీఏ ఈమెయిల్‌కు పంపవచ్చని తెలిపారు. అలాగే దరఖాస్తు ఫారాలు హైదరాబాదులోని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయం (టి.అంజయ్య కార్మిక సంక్షేమ భవన్, ఆర్టీసీ ఎక్స్ రోడ్స్)లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప కార్మిక కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ సూచించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం



**మల్దకల్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):** జోగులాంబ గద్వాల జిల్లాలోని మల్దకల్ మండల పరిధిలో పశువుల్లో గాలి కుంటు వ్యాధి నివారణ కోసం టీకాల కార్యక్రమం నిర్వహించారు.బుధవారం దాసరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత టీకాల శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వెంకటేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉష మాట్లాడుతూ,గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమని రైతులకు అవగాహన కల్పించారు.పశుపోషకులు తమ పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో మొత్తం 68 గోవులకు, 96 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ,పశుపోషకులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకుని రోగాల నుంచి రక్షించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మధు,గోపాల్,మిత్రులు ఆంజనేయులు,దేవరాజ్,అలాగే పశుపోషకులు సుంకన్న, సర్వేశ్,రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంపై సమీక్ష

**-:మండల స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : అదనపు కలెక్టర్**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో)**

జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈవోతో కలిసి ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా ఎంపీడీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమావేశంలో గురు వారం నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో కార్యక్రమం సమర్థవంతంగా జరిగేలా సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలు స్థితిగతులను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎటువంటి లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.సంబంధిత అధికారులు సమయపాలన పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**- ఇందిరమ్మ గృహాలు తక్షణమే ప్రారంభించాలని ఆదేశం**



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో) జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) కార్యాలయం, పీడీ హౌసింగ్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఆయా కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది పనితీరును సమీక్షించి పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దిశా, ప్రజావాణి పెండింగ్ కేసులు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, స్వచ్ఛంద కార్యక్రమాలు, గ్రామపంచాయతీ లేఅవుట్లు, పంచాయతీ కార్యదర్శుల డీఎస్ఆర్ నమోదు వంటి అంశాలను పరిశీలించారు. ప్రత్యేకంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణంపై దృష్టి సారించిన అదనపు కలెక్టర్, ఇంకా ప్రారంభం కాని గృహాల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

# ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి

**–ఇసుక అక్రమ రవాణా కు చెక్ పెట్టాలి.**

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**
జిల్లాలో గుర్తించిన ఇసుక రీచ్ లతో పాటు రెవెన్యూ,వాటర్ షెడ్ పరిధిలోని చెక్ డ్యాం ల వద్ద నుంచి ఇసుక రవాణా చేసేందుకు అనుమతులు తప్పని సరి అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టాలని అధికారులను ఆదేశించారు.

బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాశీడ్ కమిటీ) సమావేశం గూగుల్ మీట్ ద్వారా జరిగింది. వీసీ హాల్ నుంచి కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, భూగర్భ జల వనరుల శాఖ ఏ డీ రవి, కలెక్టరేట్ ఏ వో శ్రీధర్, మిషన్ భగీరథ ఎస్. ఈ. రంగారావు, ఇరిగేషన్ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల శాఖ, సర్వే ల్యాండ్, నీటి పారుదల,వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు,అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఇరిగేషన్, నీటి జల వనరుల శాఖ ఏ డీ ని ప్రశ్నించారు. మాగనూరు మండలంలోని 5 ఇసుక రీచ్ లు, ఉట్కూర్ మండలంలో 2, మక్తల్ లో రెండు,ధన్వాడ గోటూరు, కొత్తపల్లి, లింగాల చేడ్ రీచ్ ల నుంచి ఇసుక రవాణా కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని మైనింగ్ ఏడి వివరించారు. గుర్తించిన ప్రాంతాల నుంచి నిబంధనల మేరకు ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని, ఆయా ప్రాంతాలలో సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి, పారదర్శక మైన నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఒకరిద్దరు తహసీల్దార్ల పనితీరు పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.

గూగుల్ మీట్ లో ఆయా మండలాల తహసీల్దార్లు, సిఐలు,ఎస్.ఐ. లు, కలెక్టరేట్ లోని సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 16న మండల స్థాయిలో గ్రామ సభ



చిన్నంబావి: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్షించేందుకు ఈ నెల 16వ తేదీన మండల స్థాయిలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామస్వామి తెలిపారు. చిన్నంబావి మండలంలోని అధికారులు,సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాల అమలును మరింత సమర్థవంతంగా చేయడమే ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.మండల స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన ఈ గ్రామ సభలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, సూచనలు ఈ వేదికలో తెలియజేసి ప్రభుత్వ పథకాల అమలుకు సహకరించాలని ఎంపీడీవో పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# ఎన్ని ప్రభుత్వాలు మారిన శ్రీశైలం నిర్వాసితుల ఉద్యోగలు ఎక్కడ

**కొల్లాపూర్ ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి**
1981లో శ్రీశైలం డ్యాం నిర్మాణం కొరకు 67 గ్రామాలు నీటిలో మునిగిపోయాయి నాటి నుండి నేటి వరకు ఉద్యోగం లేదు నష్ట పరిహారం లేదు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన శ్రీశైలం నిర్వాసితుల పైన ఉలుకు లేదు పలుకు లేదు, ఎందుకంటే ఎప్పుడు వస్తావు అని అడుగుతే ఇప్పుడు అప్పుడు కాలయాపన చేస్తున్న ప్రభుత్వాలు, ఎన్నాళ్ళు ఇంకెన్నాళ్లు 98 జీవో నిర్వాసితుల ఈ బాధలు తీర్చే నాథుడు లేడా, స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు అనుకుంటే తక్షణమే నిర్వాసితులకు ఉద్యోగాలు వస్తాయి, కానీ మంత్రి నిర్వాసితులపై స్పందించడం లేదు ఎందుకని 98 జీవో నిర్వాసితులు ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేస్తారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మంత్రులను అందరి ని 98 జీవో నిర్వాసితులు కలిశారు అయినా నిర్వాసితులపై రవ్వంత ఆలోచన కూడా చేయని ప్రభుత్వ పాలకవర్గం మంత్రులు, నిర్వాసితులు భూములు ఇండ్లు సర్వస్వం కోల్పోయారు. 98 జీవో ఉద్యోగాలు వస్తాయని నష్టపరిహారాలు ప్రభుత్వాలు ఇస్తావు అని ఎదురు చూసి చివరికి నిర్వాసితులు కొంతమంది తమ ప్రాణాలను వదులుకుంటున్నారు, జటప్రోలు ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ కార్యక్రమం బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రజా పాలన ప్రభుత్వము ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి 98 జీవో నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో హామీ ముఖ్యమంత్రి ఇచ్చారు. నాటినుండి నేటి వరకు ఒక్క నిర్వాసితునికి కూడా నష్టపరిహారం లేదు ఉద్యోగము లేదు ఇది ప్రజా పాలన ప్రభుత్వ, అనంతరం మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో 98 జీవో నిర్వసితులపైన ఒక్క మాట కూడా మాట్లాడని స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు.2000 మంది 98 జీవో నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించి నష్టపరిహారం చెల్లిస్తే రెండు వేల కుటుంబాలకు జీవన ఉపాధి కలుగుతుంది, ఈ విషయము ప్రభుత్వాలకు తెలుసు ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే నిర్వాసితులను వాడుకుంటారు తప్ప, ఓట్లు అయిపోయిన తర్వాత మళ్లీ నిర్వాసితుల ను పట్టించుకున్న నాధుడే లేడు ,ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధుల పరిపాలన వ్యవస్థలో కొనసాగుతున్న దుస్థితి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజాస్వామ్య వ్యవస్థలో మార్పు తెచ్చేందుకు భారత రాజ్యాంగాన్ని నిర్మించారు.15-4-1986 అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు క్యాబినెట్లో ఆమోదం పొంది



మొట్టమొదటి నిర్వాసితుల కోసం ఇంటికి ఒక ఉద్యోగం మరియు ఇరిగేషన్ అండ్ విద్యుత్ శాఖలో (జెన్కో )శాఖలో 50% కోటా శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు కల్పించాలని అప్పటి ప్రభుత్వము జీవోను జారీ చేసినది కానీ జీవో మారిన దీనిపై ఎన్నో జీవోలు వచ్చిన ప్రభుత్వాలు నిర్వాసితులకు అన్యాయం చేస్తూనే ఉన్నాయి 98 జీవో వలన అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీమాంధ్ర ముఖ్యమంత్రులు పాలించినప్పుడు ఈ జీవో 98 వలన కర్నూలు జిల్లా 50 గ్రామాలు ముంపుకు గురైతే అక్కడ 968 పోస్టులు ఇచ్చినారు ఇక్కడ 67 గ్రామాలు ముంపుగురైతే 182 ఉద్యోగాలు ఇచ్చినారు మాకు ఎప్పుడూ తీరని అన్యాయం జరుగుతూనే ఉన్నది ఇప్పటికి 2000 మంది 67 గ్రామాల నుండి ఉద్యోగం కోసం నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి ఈ నిర్వాసితులకు ఆదుకోవాల్సిందిగా మన ముఖ్యమంత్రి మన జిల్లా వాసి అయినటువంటి యనమల రేవంత్ రెడ్డికి మా 67 గ్రామాల ప్రజలు మా ముఖ్యమంత్రి మాకు ఉద్యోగాలు కల్పిస్తాడని ఆశగా. 98 జీవో నిర్వాసితుల గురించి ఎన్ని పత్రికలు రాసిన టీవీలు స్పందించి బాధితుల గురించి వివరించిన ప్రభుత్వాలకు రవ్వంతైన ఆలోచన లేదు.ఉద్యోగాలు వస్తాయో రావో నిర్వాసితులు మాత్రం ప్రాణాలు పోతూనే ఉన్నాయి అయినా ప్రభుత్వం కనకరించడం లేదు, ఇప్పటికైనా స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు 98 జీవో ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నష్టపరిహారం చెల్లిస్తారని ఆశగా ఎదురుచూస్తున్న శ్రీశైలం నీటిమొంపు నిర్వాసితులు.

## మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా పి. ఆంజనేయులు బాధ్యతల స్వీకరణ

**– పాలమూరు బార్ అసోసియేషన్ నుంచి ఘన స్వాగతం, శుభాకాంక్షలు వెల్లువ**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
మహబూబ్‌నగర్ జిల్లా కోర్టులో మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫ్యామిలీ కోర్టు) గా పి. ఆంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి డబ్బుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి. ఆంజనేయులకు కోర్టు సిబ్బంది, తోటి న్యాయమూర్తులు కూడా అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్యతో పాటు సభ్యులు ప్రభావతి, రఘు కుమార్, శశి బాబు, విష్ణువేద, మహేష్ కుమార్, వంశీ కృష్ణ, మురళి మోహన్, జ్యోతి, తాహేర్ మరియు పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## అలవి వలలను నిషేధించాలి

**అమరగిరి భరత్ యాదవ్**

**కొల్లాపూర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామ నివాసి భరత్ యాదవ్ మంగళవారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యశాఖ అధికారిని కలిసి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య శాఖ అధికారి నరసింహారావుకి అలవి వలను నిషేధించాలని జిల్లా అధికారిని కోరారు. ఇక్కడ అమరగిరి నుంచి మొదలు పెడితే శ్రీశైలం వరకు అలవి వలలు చాలా ఉన్నాయి, వాటిని నిషేధించకపోతే అక్కడ ఉన్నటువంటి స్థానిక మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోతుంది. తెలంగాణకు సంబంధించిన మత్స్యకారులు చాలా నష్టపోతారు ఇకనైనా మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి అలవి వలలను నిషేధించాలని అమరగిరి భరత్ కోరారు.



## కొండూరు గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత చైతన్య కార్యక్రమం

**కొల్లాపూర్ ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "ూతీతీఱజవ ూశ్రీఱజవ" కార్యక్రమంలో భాగంగా కొండూరు గ్రామంలో పెంట్లవెల్లి మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం కొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన నిర్వహించగా మండల ఎస్సై పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, అతి వేగంతో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను చిదిమేస్తాయని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు,ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,బైక్‌లకు నెంబర్ ప్లేట్లు ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలను నివారించేందుకు వాహనాలకు రేడియం స్టిక్కర్లు ఉపయోగించుకోవాలని తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, జాగ్రత్తగా వాహనం నడిపితేనే "ూతీతీఱజవ ూశ్రీఱజవ" లక్ష్యం సాకారం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ మరియు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,మహేష్,వంశీ,గ్రామ ఉప సర్పంచ్ వడ్డెమాన్ రాముడు,వార్డు మెంబర్లు కావలి ఈశ్వరయ్య,దొబ్బలి వెంకటయ్య,రెడ్డి నరేష్, నాయకులు మీనిగ సత్తి,డీలర్ కుటుమయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సంస్థ లో పనిచేసే ఎంప్లాయిస్ ను పర్మినెంట్ చేయాలి

## టి యు సి ఐ కార్మిక సంఘం. అంబదాస్, కె.కాశీనాథ్ టి యు సి ఐ

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**



నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు జరిగే విద్యుత్ ఎంప్లాయిస్ "నిరవధిక సమ్మె" శిబిరాన్ని టి యు సి ఐ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె. కాశీనాథ్, టి యు సి ఐ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంబదాస్ లు సందర్శించి, సమ్మె కు టి యు సి ఐకార్మిక సంఘం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా "కారంటోల సమ్మె" జరుగుతుంది. దీనికి ప్రజలు, విద్యుత్ వినియోగ దారులు, మేధావులు, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులు సంపూర్ణ మద్దతు తెలియజేయాలి. తోటి కార్మికులు గత 20-25 సంవత్సరాల నుండి కార్మికులు చాలి చాలని తక్కువ జీతాలతో విద్యుత్ శాఖలో పనిచేస్తున్నారు. శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదు. శ్రమ దోపిడీకి గురువుతున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పర్మినెంట్ చేస్తున్నామని నమ్మించి మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న విద్యుత్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ లు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా "కంట్రాటీకరణ "విధానాన్ని ప్రపంచ బ్యాంకు కు తలొగ్గి భారతదేశంలో అమలు చేస్తా ఉన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులు వ్యతిరేకించాలనారు. వెంటనే ప్రభుత్వం విద్యుత్ శాఖలో పనిచేసే ఎంప్లాయిస్ ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూనాము. లేని పక్షం లో ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు నీలి దామోదర్, వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు

# జిల్లా కోర్టులో అంబలి కేంద్రం ప్రారంభం



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో)**

మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి డబ్బుల నరసింహారెడ్డి కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సీనియర్, మహిళా, జూనియర్ న్యాయవాదులు అంబలి సేవలను వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఎండాకాలం ముగిసే వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు రెండు గంటల పాటు అంబలి కేంద్రాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య, కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ జూనియర్ కాలేజ్ విజయం

**- విద్యార్థులను అభినందించిన విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**
**-ఉత్తమ ఫలితాలతో మెరిసిన విద్యార్థులకు శుభాకాంక్షలు**
**- ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచన**

హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రతిభ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభినందనలు తెలిపారు. సిఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీకి చెందిన 35 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో 468/470 మార్కులు సాధించిన 8 మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు పొందారు. మొత్తం 80 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం ఆనందకరమని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మారుస్తున్న శక్తివంతమైన సాధనమని, ప్రతి విద్యార్థి



దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అభ్యాసంలో నిబద్ధత, క్రమశిక్షణ ఉంటే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని పేర్కొంటూ, విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన

మల్దకల్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):గ్రామ అభివృద్ధి 99 రోజుల ప్రణాళికలో భాగంగా, "అరైవ్ అలైవ్"కార్యక్రమం కింద మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలోని పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని,సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,ప్రధానోపాధ్యాయులు శిరీష,అంగన్‌వాడీ టీచర్ ప్రశాంతి,గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన డిఇఓ

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**

ఇ-అభ్యాస్ ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ స్టాండర్డ్ లో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విదార్థులు ముగ్గురు ఇ-అభ్యాస్ ఫౌండేషన్ ఐఐటి స్టాండర్డ్ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన సందర్భంగా బుధవారండి. ఈ.ఓ రమేష్ కుమార్ విద్యార్థులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. జర్నలిస్ట్ సయ్యద్ రబ్బాని కూతురు రిదా కరీమా మొదటి ర్యాంకు సాధించగా,3 తరగతి స్టాండర్డ్లో అదే పాఠశాలకు చెందిన మహమ్మద్ ఫైజాన్ రెండవ ర్యాంకును సాధించగా 6 తరగతి స్టాండర్డ్ లో మేఘన రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించారు. వీరిని హైదరాబాద్ లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను ఇ-అభ్యాస్ ఫౌండేషన్ బాధ్యులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ ప్రతిభను కనబరిచిన లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని,నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఐఐటి స్టాండర్డ్ లో మూడు ర్యాంకులు సాధించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులను ఐఐటి స్థాయిలో రాణించే విధంగా విద్యనందించిన లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ పాఠశాల యాజమాన్యానికి అధ్యాపక బృందాన్ని అభినందించారు. జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల అధ్యాపకులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా విద్యా బోధన సాగించాలని డిఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్ రాజశేఖర్ రావు,లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సింగిరెడ్డి ఫాతిమారెడ్డి,ఫిజికల్ డైరెక్టర్ వీరప్ప,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## -అదనపు ఎస్పి.ఎన్.వెంకటేశ్వర్లు

నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లుఅన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని బస్టాండ్ఎదురుగా ఉన్న హైస్కూల్లో అరైవ్-అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్.పి ఎన్.వెంకటేశ్వర్లుమాట్లాడుతూ దేశంలో సగటున ప్రతి నాలుగు నిమిషాలకు ఓ రోడ్డు ప్రమాదం జరుగుతుందని, ఈ ప్రమాధాలలో ఎక్కువ శాతం యువకులుమృతి చెందుతున్నారని ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించ వచ్చని సూచించారు. వాహనం నడిపే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ఫోన్ మాట్లాడుతూ,మద్యం సేవించి, రాంగ్ రూట్లో,అతివేగంగా,నిర్లక్ష్యంగా వాహనం నడపకూడదని,అలాగే వాహనం నడిపేటప్పుడు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని బాధ మిగులుతుందన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడిపితే కొంతవరకైనా ప్రమాదాలను నివారించవచ్చని స్కూల్ విద్యార్థులు తల్లిదండ్రులకు పక్కాగా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపేలా అవగాహనా కల్పించాలని,హెల్మెట్ ధరిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని మీరు తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. విద్యార్థులు కూడా మైనర్ డ్రైవింగ్ చేయరాదనిఅన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో అధికారి రమేష్,సబ్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్,ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ కళ్యాణ్,స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

